క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని వినతి



ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సత్తిరెడ్డి తదితరులు

భువనగిరిటౌన్ : బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురువుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని భువనగిరి సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సాధ్యమైనంత త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని సత్తిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడలు



పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు

అడ్డగూడూరు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీడీ నరేష్, పీఈటీ ఉషా తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

గుండాల : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌హెచ్‌పీ యమున సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అనంతారం గ్రామంలో ఆరోగ్య మేళ ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి పిల్లలకు టీకాలు ఇచ్చారు. ప్రతి గురువారం రామారం గ్రామంలో బీపీ, షుగర్ పరీక్షలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రేణుక, ఆశ వర్కర్ సరిత, ఏఎన్ఎం నజీమా, చామల పద్మ, ప్రమీల, రాములు, రవి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం, నగదు అందజేత



ఎల్లయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నగేష్ తదితరులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కూరెళ్ల ఎల్లయ్య, కూరెళ్ల రజిత కుటుంబానికి యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్ శనివారం బియ్యం, నగదు అందజేశారు. ఎల్లయ్య, రజిత చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కూరెళ్ల కృష్ణ, కూరెళ్ల శ్రీను, నాయకులు కూరెళ్ల శ్రీరాములు, కారుపోతుల వెంకన్న, మెంట నర్సింహ, మెంట సురేష్, కూరెళ్ల నరేష్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో గుండెపోటుతో రేషన్ డీలర్ జాకీరయ్య శుక్రవారం సాయంత్రం (70) మృతిచెందాడు. రోజువారీలా రేషన్ సరుకులు పంపిణీ చేసి ఇంటికి చేరుకున్న ఆయన ఒక్కసారిగా కుప్పకూలి మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతదేహానికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, రాష్ట్ర కార్యదర్శి మొగిలిపాక రమేష్, జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య తదితరులు జాకీరయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కరపత్రాలు ఆవిష్కరణ

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో ఈ నెల 22న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సు, గాంధీ విజ్ఞాన సదస్సు – 2024 కరపత్రాలను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శనివారం స్థానికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సదస్సు కన్వీనర్ పడమటి పావని, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మెరుగు మధు, అధ్యక్షుడు మాటూరి అశోక్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, నాయకులు ఎరుకల హేమేందర్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదగాలి

- విద్యార్థులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచన
- గురుకులాలు, వసతిగృహాల్లో నూతన మెనూ ప్రారంభం



బీబీనగర్ : బీసీ హాస్టల్‌లో మెనూ వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్



చౌటుప్పల్ : విద్యార్థినికి మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రపంచంతో పోటీపడే స్థాయికి విద్యార్థులు ఎదగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆ మేరకు విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన కామన్ డైట్ మెనూ ప్రారంభ ఉత్సవాలు శనివారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకులంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రేహౌండ్స్ అజాల్డ్ కమాండ్, ఐపీఎస్ నగిరాల శుభంప్రకాష్‌తో కలిసి మెనూ ప్రారంభించారు. తరగతి గదులు, హాస్టల్ గదులను పరిశీలించారు. విద్యార్థినులతో ముచ్చటించారు. వారితో పాటు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. గురుకులం ప్రిన్సిపాల్ సరోజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, డీఈఓ సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పెంఈఓ గురువారావు, వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): సంక్షేమ హాస్టల్‌లో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులను విదార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాజారామ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన మెనూను ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్, సూపరిండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, వార్డెన్‌లు భిక్షం, ప్రసన్న, స్వప్న, సునిల్‌కుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బీసీ బాలుర కళాశాలలో ప్రత్యేక అధికారి, ఎక్సైజ్ సీఐ రవిచంద్రారెడ్డి, బీసీ బాలుర వసతి గృహంలో ఎంపీడీఓ డి.బాలాజి, బీసీ బాలికల వసతి గృహంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఎస్సీ బాలికల వసతి గృహంలో తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎస్సీ బాలుర ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డిలు పెంచిన మెనూ ప్రారంభించారు.విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి అధికారులు భోజనాలు చేశారు. కార్యక్రమంలో వసతి గృహాల అధికారులు జ్యోతి, రాజోలుబాయ్, ప్రసన్న పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని బీసీ గురుకుల, ఎస్సీ పాఠశాలల్లో శనివారం మెనూ డైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ రాజేష్ చంద్ర, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ మెను డైట్ ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. అనంతరం బీసీ హాస్టల్‌ను కలెక్టర్ హనుమంతరావు సందర్శించి ఏర్పాట్లను తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఏసీపీ రవికిరణ్, గురుకుల బీసీ, ఎస్సీ పాఠశాలల ప్రిన్సిపాల్స్ మాధవి, రూప పాల్గొన్నారు.

వసతిగృహాల్లో మెరుగైన వసతులు

రామన్నపేట : వసతిగృహ విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో నూతన మెనూను ప్రారంభించారు. విద్యార్థులకు ఉన్ని దుస్తులు పంపిణీ చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఆయనవెంట ఏఎస్‌డబ్ల్యూఓ తారాబాయి, వసతిగృహ అధికారి సుధాకర్, హెల్త్ సూపర్‌వైజర్ వాణిశ్రీ, ఉన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

అడ్డగూడూరు : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆకాంక్షించారు. శనివారం మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో కొత్త మోనూ డైట్ కాస్మోటిక్ చార్జీ షీట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేసి రగ్గులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంఈఓ సబిత, ఎంపీఓ ప్రేమలత , ప్రిన్సిపాల్ విజినాచౌదరి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరజన్‌రెడ్డి, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఎంఈఓ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగయ్యయాదవ్, చిరంజీవి పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాలలో..

భువనగిరి : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం నూతన డైట్ మెనూను మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి మధుసూదన్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ హమీద్ పాష, అగ్నిమాపక శాఖ ఎస్ఐ మధుకర్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఎమ్మెల్సీ తీన్‌మార్ మల్లన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కొత్త మెనూ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యకోసం అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. తల్లిండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ నాగవేణి, వైస్ ప్రిన్సిపాల్ రాజు, పేరెంట్స్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

బొమ్మలరామారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూను పక్కాగా అమలు చేయాలని హైదరాబాద్ డీసీపీ, ఐపీఎస్ అధికారి సింగ్ పాటిల్ హాస్టల్ సిబ్బందికి సూచించారు.మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల బీసీ గురుకుల పాఠశాలను శనివారం హైదరాబాద్ రీజినల్ సైనిక్ వెల్ఫేర్ అధికారి శ్రీనేష్ కుమార్‌తో కలసి సందర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో నూతన మెనూ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సునీత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

కొత్త మెనూ ద్వారా మెరుగైన పౌష్టికాహారం

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త మెనూ ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన పౌష్టికాహారం అందనుందని జిల్లా క్రీడా, యువజన సర్వీసుల శాఖ అధికారి కె.ధనుంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని దేశముఖిలోని ఎంజేపీ బీసీగురుకుల పాఠశాలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంచిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవాల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగభూషణం చారి, వైస్‌ప్రిన్సిపాల్ వసంత, డిప్యూటీ వార్డెన్ వెంకటేశం పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ప్రభుత్వ విప్ అయిలయ్య

యాదగిరిగుట్ట: వసతి గృహాల్లో ఉండే విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచించారు. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ బాలికల వసతి గృహంలో నూతన డైట్ మెనూ చార్జీలను ప్రారంభించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మండల ప్రత్యేక అధికారి రాజారామ్



మోత్కూరు : విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మెనూ పక్కాగా అమలు చేయాలి



మెనూ ప్రారంభిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్

భువనగిరి : కొత్త మెనూ పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీఎస్ఎన్‌వీ ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని అనంతారంలోని బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం కొత్త డైట్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. అంతకు ముందు పాఠశాలలో బియ్యం, కూరగాయలు, వంట సామగ్రి, కోడిగుడ్లు, ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు రగ్గులు అందజేశారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరమల్ల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

భూదాన్‌పోచంపల్లి: ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన అందించనున్నట్లు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. మండలంలోని దేశ్‌ముఖిలోని మలక్‌పేట్, కార్వాన్ మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో డైట్‌చార్జీలు, కాస్మోటిక్‌చార్జీలు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో డీఐజీ(సీఐడీ) నారాయణనాయక్, ప్రిన్సిపాల్ వెంకట్‌రావు, ఏటీపీ శ్వేత, డీడబ్ల్యు వి.లక్ష్మి, మల్లేశ్ పాల్గొన్నారు.



బీబీనగర్ : మెనూ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీపీ రాజేష్ చంద్ర, ఏసీపీ తదితరులు



రామన్నపేట: మెనూ చార్ట్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ లాల్‌బహదూర్



అడ్డగూడూరు : విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు



రాజాపేట: మెనూ చార్ట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ తీన్‌మార్ మల్లన్న తదితరులు



బొమ్మలరామారం : ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న అధికారులు

జిట్టా బాలకృష్ణారెడ్డికి ఘన నివాళి



భూదాన్‌పోచంపల్లి : జిట్టా చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మలిదశ తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతిని శనివారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమ్ము భాను చందర్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, రామిడి నరేందర్ రెడ్డి, రామిడి యాదిరెడ్డి, బాలెం రామకృష్ణ, చేరాల నిఖిల్, చింతల శ్రీశైలం, జంగారెడ్డి, కాసుల సుధాకర్, శ్రీను, లింగస్వామి, సతీష్, చెరుకు సాయి, శ్యామ్, భరత్‌రెడ్డి, మల్లేశ్, నవీన్, వికాస్, అజయ్ కుమార్, భాను, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి

భువనగిరి : తెలంగాణ మలి దశ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి కార్యక్రమాన్ని శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అమర వీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శీలం క్రాంతిరెడ్డి, రత్నపురం శ్రీను, పాశం శంకర్‌రెడ్డి, కస్తూరి పాండు, సేవర్తి మధు, బరిగే శంకర్, దండబోయిన నవీన్, కాసాని వినోద్, గణేష్,దశరథ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తా, మండలంలోని టేకులసోమారంలో శనివారం ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రోగులు, దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, చిలుగూరి సత్తిరెడ్డి, క్లోం లక్ష్మారెడ్డి, కంకల కిష్టయ్య, నానచర్ల రమేష్, మస్కు నరసింహ, బొల్లు శ్రీనివాస్, బత్తిని రవీందర్, కంకల శ్రీనివాస్, కొండూరి సుదర్శన్, కొండూరి పాండు, వంశీ రాజ్, ఎల్లా స్వామీ, సుధీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కుంగిన చెరువు కట్ట రోడ్డుకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..



చెరువు కట్ట రోడ్డుపై వేసిన బీటీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ రోడ్డుకు ఎట్టకేలకు మరమ్మతులు పూర్తి చేశారు. గత నెల 18న సాక్షి దినపత్రికలో 'రోడ్డును తవ్వారు.. మరమ్మతులు మరిచారు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఐబీ అధికారులు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తేవడంతో మరమ్మతు పనులను చేపట్టారు. కుంగిన చెరువు కట్ట రోడ్డు మరమ్మతులకు రూ.3.60 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. సదరు కాంట్రాక్టర్ టెండర్ చేపట్టి బీటీపనులను చేయించాడు. ఫుట్ పాత్‌పై సిమెంటు, కాంక్రీట్ పనులు చేస్తున్నారు. దీంతో మంజూరైన రూ.25 మీటర్ల కుంగిన రోడ్డు మరమ్మతులు పూర్తవుతున్నాయని ఐబీ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు.

సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో రూ 5కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం ఆ పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, రాచకొండ బాలరాజు, మందుల సురేష్, కూరెళ్ల కుమార స్వామి, చిర్రబోయిన కొమురయ్య, పల్లపు సమ్మయ్య, ఎర్రవెల్లి యాదయ్య, కారుపోతుల శ్రీను, లెంకల వేణు, పల్లె భిక్షం, బయ్యని రాజు, సజ్జనం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కేర్‌టేకర్ ఎంపికలో అవకతవకలు జరిగాయని, మెరిట్ లిస్ట్‌లో ఉన్న వారిని కాదని అనర్హులకు ఉద్యోగం కేటాయించారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ పలువురు మెరిట్ అభ్యర్థులు శనివారం సర్వేల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ శ్రీనివాస్, కేజీబీవీ ఎస్ఓ శివ రంజనిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

సెయింట్‌మేరీస్‌లో హ్యాకథాన్ ఈవెంట్



ప్రశంసాపత్రాలను అందుకున్న విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని సెయింట్‌మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూషన్స్‌లో శనివారం హ్యాకథాన్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ శశి రాజశేఖర్, ప్లేస్‌మెంట్ హెడ్ మయాంక్‌శర్మ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇదొక వేదిక అని అన్నారు. అనంతరం హ్యాకథాన్ ఈవెంట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కమలహాస్, వైస్ ప్రిన్సిపాల్ జనార్దన్‌నాయుడు, హెచ్ఓడీ మల్యాద్రి, సీఆర్‌టీ స్టాఫ్ పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

రామన్నపేట: మండలంలోని లక్ష్మాపురం, వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాల్లో ప్రమాదాల్లో గాయపడిన, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఆయనవెంట పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మాజీసర్పంచ్‌లు గంగుల వెంకటరాజిరెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, బత్తుల క్రిష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, శేఖర్‌గౌడ్, అయిటిపాముల పెద్దులు, గోదాసు పృథ్వీరాజ్, రవీందర్ తదితరులు ఉన్నారు.

స్వర్ణగిరి క్షేత్రంలో నక్షత్ర హారతి

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారాన్ని పురస్కరించుకుని స్వామి వారికి దీపాలంకరణ సేవతో పాటు జలనారాయణ స్వామికి నక్షత్ర హారతి ఇచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, తోమాల సేవ, స్వామి వారి నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి ఉత్సవ సేవ నిర్వహించారు.

కేసుల రాజీతో ఎవరూ ఓడినట్టు కాదు

- చౌటుప్పల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి



చౌటుప్పల్: లోక్ అదాలత్‌లో కేసులను విచారిస్తున్న న్యాయమూర్తి మహతీవైష్ణవి

చౌటుప్పల్ : కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఒకరు గెలిచినట్టు మరొకరు ఓడినట్టు కాదని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి అన్నారు. ఇరువురు విజయం సాధించినట్టుగానే భావించాలని పేర్కొన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. అన్ని రకాలకు చెందిన 1,319కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు ఏమాత్రం పంతాలకు పోవద్దని సూచించారు. అత్యధిక కేసులను పరిష్కరించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు సహకరించిన న్యాయవాదులు, పోలీసులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, సూపరిండెంట్ నరేష్, పీపీపీ ఖాజానిజామొద్దీన్, ఏజీపి ఎం.నర్సింహ, న్యాయవాదులు అల్లి స్వాతి, రవీందర్, జంగయ్య, శ్రీశైలం,ఖయ్యూం పాష తదితరులు పాల్గొన్నారు.

320 కేసులు పరిష్కారం



రామన్నపేట : లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి శిరీష

రామన్నపేట : కక్షిదారులు పంతాలకు పోకుండా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.శిరీష సూచించారు. రామన్నపేట జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో మండల లీగల్‌సెల్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. లోక్ అదాలత్‌లో 320 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో బార్‌అసోషియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య, న్యాయవాదులు జినుకల ప్రభాకర్, ఉయ్యాల హన్మంత్‌గౌడ్, లింగయ్య, మొగులయ్య, డేవిడ్, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, యాదయ్య, శ్రవన్‌కుమార్ సూపరింటెండెంట్లు గంగాభవాని, బాలగోని శివరాజు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం



కలశపూజ చేస్తున్న అర్చకులు

పంచలోహ విగ్రహాలకు ప్రత్యేక పూజలు

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం శ్రీ గోదాదేవి రంగనాయకుల నూతన పంచలోహ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం రక్షాబంధనం, మూలమంత్ర ప్రాయశ్చిత హోమం, శ్రీ సుదర్శన నారసింహ హోమం అనంతరం 108 కళశాలతో మూలమూర్తికి అభిషేకాలు చేశారు. సాయంత్రం పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు మారెపల్లి రవికుమారాచార్యులు, వరదాచార్యులు, సీతారామ శాస్త్రి, కృష్ణమాచారి విగ్రహదాతలు గూడా లత, నర్మద, ఆలయచైర్మెన్ లవనం ఉపేందర్, రాపోలు రాజశేఖర్, కొంపల్లి విజయానందం తమ్మిశెట్టి అంజయ్య, కోట సుధాకర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలో తల్లిదండ్రుల మృతితో అనాథలుగా మారిన నికిష, సాత్విక్‌ను శనివారం ఎమ్మెల్సీ తీన్‌మార్ మల్లన్న పరామర్శించారు. వారికి రూ. 10వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డుల నాగేష్, ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన నేతాజీ యువజన మండలి సభ్యుడు మద్దెల సాయిరామ్ కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతడికి నేతాజీ యువజన మండలి సభ్యులు పోగు చేసిన రూ.45వేలను మండలి అధ్యక్షుడు పి.శ్యంతన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ శనివారం హైదరబాద్‌లో అందజేశారు.